క్లుప్తంగా

నియామకం



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్‌గా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ హారోన్ ఖాన్ నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పలు కార్పొరేషన్‌లకు కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా నిజామాబాద్ నగరానికి చెందిన కార్పొరేటర్ హారోన్‌ఖాన్ పీసీబీ బోర్డ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. ఎంఐఎం తరపున కార్పొరేటర్‌గా గెలిచిన హారోన్‌ఖాన్ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌లో చేరారు. దీంతో తనకు కాంగ్రెస్ సముచిత స్థానం కల్పించిందన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 51డివిజన్ బూరుడుగల్లీలో మంగళవారం జిల్లాశాఖ ఆధ్వర్యంలో దళిత కళ్యాణ్ సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దళిత కళ్యాణ్ సమితి జిల్లా అధ్యక్షుడు దౌలత్ చక్రి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా పింకీ పాయక రావు, ప్రధాన కార్యదర్శిగా రాందాస్, కోశాధికారిగా గుణసాగర్, ఉపాధ్యక్షులుగా రాజు, రవీంద్ర, రాహుల్, అమూల్, సహాయ కార్యదర్శిగా గౌతం, విజయ్, భారత్ దావ్లాజి, ముఖ్య సలహాదారునిగా సుభాష్, నలుగురు ఈసీ మెంబర్లుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం దళిత కళ్యాణ్ సమితి జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. దళిత కళ్యాణ్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రామచందర్ గైక్వాడ్ పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించారు.

మహిళలతోనే సమాజాభివృద్ధి



నిజామాబాద్ సిటీ: మహిళల స్థితిగతులు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ వనం అరుణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం టీటీడబ్ల్యూఆర్‌డీసీ ఉమెన్ నాగారంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ సయ్యద్ జైనబ్, క్లబ్ ప్రతినిధులు కోటగిరి చంద్రశేఖర్, వీరబ్రహ్మం, సూర్యప్రకాష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణస్వామి జయంతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని శివాజీనగర్ రామకృష్ణ పాఠశాల కుటీరంలో మంగళవానం రామకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం రామకృష్ణ జన్మది న వేడుకలతోపాటు ఇటీవల నిర్వహించిన 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కుటీర నిర్వాహకుడు ఎస్ఎన్ చారి, మెజీషియన్ రంగనాథ్, పాఠశాల యాజమాన్యం శశిరేఖ శ్రీనివాస్, మధు, మాధురి పాల్గొన్నారు.

చలో ఢిల్లీ జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న, దాసు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి మోదీ సర్కార్ కార్మికులకు మరణ శాసనం రాసిందని విమర్శించారు. రైతు, కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేదంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ సర్కార్ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నాయకులు సూర్యశివాజీ, మురళి, సాయిబాబా, గంగాధర్, పోశెట్టి, భారతి, మోహన్ పాల్గొన్నారు.

జీతాలు మున్సిపల్‌లో.. విధులు కలెక్టరేట్‌లో..

- అదనపు కలెక్టర్ సీసీ కనుసన్నల్లో పనిచేస్తున్న పలువురు మున్సిపల్ సిబ్బంది
- సొంత శాఖకు వెళ్లనివ్వని వైనం

కార్పొరేషన్ రిపోర్ట్



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్‌కు చెందిన పలువురు సిబ్బంది మున్సిపల్ నుంచి జీతాలు తీసుకుంటూ కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సొంత శాఖకు వెళ్దామనుకున్నా అదనపు కలెక్టర్ సీసీ వెళ్లనీయకుండ అడ్డు పడుతున్నారని సదరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. నిజామాబాద్ మున్సిపాలిటీకి 2022-23 జూన్ వరకు అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈక్రమంలో మున్సిపల్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు డ్రైవర్లను, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను పనుల నిమిత్తం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ సీసీ పర్యవేక్షణలో విధులు కేటాయించారు. అయితే ఇటీవల ఆమె బదిలీపై వెళ్లినా కూడా, సదరు సిబ్బంది ఇప్పటికీ కలెక్టరేట్‌లోనే విధులు నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్‌కు, మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేకున్న మున్సిపల్ సిబ్బందిని అక్కడే ఉంచి విధులు నిర్వహించేలా ఆదేశించారు. దీంతో పాటు మరో ఇద్దరిని (మున్సిపల్ సిబ్బంది)తో సైతం సీసీ కనుసన్నల్లోనే ఇతర శాఖల్లో పనులు చేయిస్తున్నారు. ఇలా ఐదుగురు ఉద్యోగులు సీసీ చెప్పిందే వినాలని ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ కలెక్టర్ సీసీ తాను చెప్పిందే వినాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సదరు మున్సిపల్ ఉద్యోగులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.

ఆర్డర్ కాపీలు లేకుండానే..

మున్సిపాలిటీలోనే సరిపడ ఉద్యోగులు లేరు. ఉన్నవారిపైనే పనిభారం పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ఆర్డర్‌కాపీలు లేకుండానే అనవసరంగా మున్సిపల్ నుంచి సిబ్బందిని అడిషనల్ కలెక్టర్ సీసీ పర్యవేక్షణలో విధులు కేటాయించారు. సదరు సిబ్బంది జీతాలు మున్సిపాలిటీలో తీసుకుంటూ.. విధులు కలెక్టరేట్‌లో నిర్వహించడంపై తోటి ఉద్యోగులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిత్రామిశ్రా బదిలీ కాగానే మున్సిపల్ ఉద్యోగులను వెనకకు పంపించాల్సి ఉన్నా, అధికారి అడ్డుకోవడంతో ఉద్యోగులు విస్మయానికి గురవుతున్నారు.

పట్టించుకోని ఉన్నతాధికారులు..

మున్సిపల్ సిబ్బందిని వెనక్కి పంపాల్సి ఉండగా సీసీ మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులెవరూ ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందిని వెనక్కి రప్పించాలని పలువురు కోరుతున్నారు.

నేటి చిత్రం..



భగత్‌సింగ్ చౌరస్తాలో కళావిహీనంగా మారిన ఐలాండ్

అధ్వానంగా 'భగత్‌సింగ్ చౌరస్తా'

నిజామాబాద్ నగరంలోని రాష్ట్రపతి రోడ్డులోగల భగత్‌సింగ్ చౌరస్తాలో ఐలాండ్ నిర్వహణ లేక పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి ఐలాండ్‌లో పూల మొక్కలు నాటి, అందంగా తీర్చిదిద్దాలని నగర వాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

సుభాష్‌నగర్: అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయడం సరికాదని, తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నూర్జహాన్, యూనియన్ గౌరవాధ్యక్షుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక పూటతోపాటు మే నెల సెలవులు ఇవ్వాలని, సమ్మె కాలపు హామీలు వెంటనే అమల్జేయాలని, పాత పద్ధతిలోనే హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, మంగాదేవి, వాణి, జ్యోతి, గోదావరి, విజయ, శంకర్‌గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ టీడీపీ నాయకులు పలువురు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో వీరికి ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు అంబిక సత్యనారాయణ, కోయెడి నర్సింలు, లవంగ రాజు, గాంగోని రాజేశ్వర్, రామకృష్ణ రెడ్డి, వెంకటేష్, జాఫర్, గోవర్దన్, గంగాధర్, ఇలియాస్, ప్రసాద్, కేశవేణు, బాడ్సి శేఖర్‌గౌడ్ ఉన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్, తెయూ అధ్యాపకులు 'భగత్‌సింగ్ వర్ధంతి సభలు' కార్యక్రమ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 15నుంచి 31వరకు భగత్‌సింగ్ వర్ధంతి సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు గౌతంకుమార్, జన్నారపు రాజేశ్వర్, ప్రిన్స్, దేవిక, రవీందర్, అక్షయ్, మోహిత్, లహరి పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కార్పొరేటర్లు

నిజామాబాద్‌నాగారం: ఎన్నికల కోడ్ రాకముందే నగర మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ కార్పొరేటర్లు కోరారు. ఈమేరకు మంగళవారం వారు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బడ్జెట్ సమావేశంలో నగరంలోని సమస్యలపై చర్చించే అవకాశం రాలేదని, ప్రజల సమస్యలపై చర్చించేందుకు వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయాలన్నారు. అభివృద్ధి పనులకు ఒక్కో డివిజన్‌కు రూ.10 లక్షలు కేటాయించడంపై సరైన స్పష్టత రాలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డివిజన్‌కి కోటి రూపాయల అభివృద్ధి పనులపై చర్చించేందుకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయాలని కోరారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలంరాజు, ప్రవళిక, హేమలత, మల్లేష్‌యాదవ్, విజయ్, వైష్ణవి ఉన్నారు.

31న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పద్మశాలీలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఈనెల 31న పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయవేదిక నిర్వహిస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్ బోర్డు సభ్యులు దాసరి నర్సింలు తెలిపారు. ఈమేరకు నగరంలో మంగళవారం సంఘ సభ్యులు కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. పద్మశాలి కుల బాంధవులందరు తమ కుటుంబంలోని వధువు, లేదా వరుడి ఫొటో బయోడాటాను కమిటీసభ్యుల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సంఘ ప్రతినిధులు మైసల నారాయణ, యస్.ఆర్. సత్యపాల్, భీమర్తి రవి, దోర్నాల రాజు, మద్ద అబ్బయ్య, దుర్గా ప్రసాద్, నారాయణ, రాజేందర్, వెంకటేష్, స్వామి, శంకర్, రాజేంద్ర ప్రసాద్, భీమర్తి సురేందర్, సిరిగాద మనోహర్, చక్రాల నారాయణ, గర్దాస్ శంకర్, నకిషన్, యువజన సంఘం ప్రతినిధులు కస్తూరి గంగరాజు, సురుకుట్ల భాస్కర్, దోర్నాల రవి, విజయ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ల ఆమోదంపై హర్షం

నిజామాబాద్‌నాగారం: బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజీత్ సింగ్ ఠాకూర్, ఉపాధ్యక్షులు రామడుగు బాలకిషన్, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళీ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి మండలి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యం



డిచ్‌పల్లిలో బస్సును ప్రారంభిస్తున్న దినేష్‌కుమార్

డిచ్‌పల్లి: ప్రధాని నరేంద్రమోదీతోనే అభివృద్ధి సాధ్యమని, దేశవ్యాప్తంగా ప్రజలు మూడోసారి మోదీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మండల పార్టీ శ్రేణులు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. అంతకు ముందు బస్సును దినేష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 2,500 మంది విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళుతున్నట్లు తెలిపారు. ఎంపీపీ గద్దె భూమన్న, వెంకటరమణ, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలానికి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, శ్రీనివాస్, రాజేశ్వర్, సంజీవ్‌రెడ్డి, గోవింద్, బాబురావు, లింబాద్రి, శంకర్ వెళ్లారు.

రేపు కిసాన్ పంచాయితీ



సిరికొండ: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో గురువారం కిసాన్ పంచాయితీని నిర్వహించనున్నట్లు ఏఐకేఎంఎస్ నాయకులు కారల్‌మార్క్స్ తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయితీకి రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. దేశ రాజధానిలో రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు సంఘీభావంగా ఈ కిసాన్ పంచాయితీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నిమ్మల భూమేష్, గులాంహుస్సేన్, నర్సాగౌడ్, శివరాజ్, సంజీవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

కమ్మర్‌పల్లి: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కమ్మర్‌పల్లిలోని కేజీబీవీని డీఈవో సందర్శించారు. ఈసందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రిఫైనల్ ఫలితాలను పరిశీలించారు. ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో ఆంధ్రయ్య, ప్రత్యేకాధికారి గంగామణి ఉన్నారు.

సంక్షిప్తం

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించండి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి (పాదచారుల వంతెన) నిర్మాణం చేయాలని ఘన్‌పూర్ గ్రామాభివద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ఘన్‌పూర్, ముల్లంగి(ఐ) గ్రామాలతో పాటు మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు రైల్వే స్టేషన్ దాటడానికి ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. వీడీసీ సభ్యులు గణేష్‌రెడ్డి, తేజ, విజయ్ తో పాటు యూత్ సభ్యులు సాయినాథ్, హరీష్, లింబాద్రి, శ్రీను, చిరంజీవి, సాయిలు, సాగర్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి



జక్రాన్‌పల్లి: జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన యువకులు రణధీర్, వినయ్, నరేష్ ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి మంగళవారం ఆయన సన్మానించి, అభినందించారు. ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి అశోక్, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ ఉపసర్పంచ్ భూమేశ్వర్, హెచ్ఎం అశోక్, పీఈటీలు సంకెపల్లి గంగాధర్, నాగభూషణం, జానకిరాం, హెచ్ఈవో సాయి, పోశన్న, రాజేశ్వర్, దేవరాజ్, ఎంపీటీసీ రాజు, సంకెపల్లి పద్మ పాల్గొన్నారు.

17న 'చరిత్రకు ఎర్ర తెగులు' పుస్తకావిష్కరణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 17న సాయంత్రం ఇతిహాస సంకలన సమితి ఇందూరు ఆధ్వర్యంలో 'చరిత్రకు ఎర్ర తెగులు' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రచయిత్రి పీఎస్ఎం లక్ష్మీ, ప్రధాన వక్తగా బొమ్మరాజు సారంగపాణి, విశిష్ట అతిథిగా వడ్డీ విజయ సారథిలు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నిజామాబాద్ అర్బన్: నగరంలోని సెయింట్ జేవిఆర్ పాఠశాలలో మంగళవారం స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జయసింహ గౌడ్ హాజరై, మాట్లాడారు. ఒత్తిడి లేని విద్య విద్యార్థులకు ఎంతో మంచిదన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ నరసింహగౌడ్, లతా గౌడ్ పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారుడికి అభినందన



నిజామాబాద్‌నాగారం: బెంగుళూరులో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి (అండర్ 14 బాలుర) తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలో జిల్లాకు చెందిన క్రీడాకారుడు రాజేష్ పూమ్‌సే బంగారు పథకం సాధించారు. ఈసందర్భంగా సదరు క్రీడాకారుడు, మాస్టర్ హీరాలాల్‌తో కలిసి మంగళవారం ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. వారిని ఎమ్మెల్సీ అభినందించారు. అంతర్జాతీయ పోటీల్లో క్రీడాకారుడికి కావల్సిన తైక్వాండో కిట్, స్పాన్సర్ షిప్ చేయడానికి సహకరిస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

నేడు షుగర్ ఫ్యాక్టరీకి ఎమ్మెల్యే, కలెక్టర్ రాక

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ గ్రామంలో ఉన్న ఎన్‌సీఎస్ఎఫ్ (సారాంగాపూర్ చక్కర ఫ్యాక్టరీని) రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించనున్నట్లు చక్కెర కర్మాగార పరిరక్షణ కమిటీ చెర్మన్ కొండెల సాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫ్యాక్టరీ వాటాదారులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

మౌలిక వసతులు కల్పించాలి



ఖలీల్ వాడి: నగరంలోని పేదలకు ఇంటి స్థలాలు, మౌలిక వసతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు అన్నారు. ఈమేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ వినతిపత్రం అందజేసినారు. ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ.. స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న కాలనీలో కరెంట్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కరెంట్ స్తంభాలను మంజూరు చేసి, ప్రతి ఇంటికి కరెంట్ మీటర్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మల్యాల గోవర్ధన్, శ్రీధర్, గంగాధర్, రామచందర్, మునవర్, స్వప్న, లతా, లావణ్య, రహమత్, భాస్కర్, నాగలక్ష్మి, షబానా సునీత, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	66,200	వెండి (కిలో)	76,400
22 క్యారెట్స్	61,050		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భీమా (తెలుగు) - 10.50, 1.40, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30 రికార్డ్‌బ్రేక్ (తెలుగు) - 4.30 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	శైతాన్ (తెలుగు) - 10.20, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గామి (ఇంగ్లిష్) - 10.00, 1.10, 7.35, 10.45 ప్రేమలు (తెలుగు) - 4.20
స్క్రీన్-3	భీమా (తెలుగు) - 12.20, 6.55 డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.25 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు) - 10.00
స్క్రీన్-4	బాబు (తెలుగు) - 1.30 రికార్డ్ బ్రేక్ (తెలుగు) - 4.15 ప్రేమలు (తెలుగు) - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	శైతాన్ (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	గామి (తెలుగు)